బొగ్గు ధరల తగ్గింపు, నాణ్యతపై దృష్టి పెట్టండి

హైదరాబాద్ బ్యూరో : సింగరేణి సంస్థ సుస్థిర మనుగడ కోసం తక్షణమే బొగ్గు ధరల తగ్గింపు, నాణ్యతపై దృష్టి పెట్టాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘ కాలం మనుగడ సాధించాలంటే కొత్త బ్లాకులు సాధించడానికి చొరవ చూపాలని సూచించారు.

UNIPRO TECHNOLOGIES LIMITED
CIN: L72200TG1985PLC005615
Regd. off: FLAT NO.503B, 5TH FLOOR, MAHESHWARI CHAMBERS, SOMAJIGUDA, Hyderabad - 500082, Telangana, India, URL: https://www.uniprolimited.com/, email: uniprolimited123@gmail.com

అసాధారణ సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఇజిఎం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క సభుల అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) మరియు ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా సోమవారం, 29 డిసెంబర్, 2025న ఉ.11.00గం.లకు (ఐఎస్టీకి) నిర్వహించబడును. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.లు 14/2020, 17/2020 మరియు 20/2020 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (ఇకమీదట ఉమ్మడిగా "సర్క్యులర్లు"గా పేర్కొనబడును) ద్వారా జారీచేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఐఆర్/పి/2020/79ను అనుసరించి కంపెనీలు సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇజిఎం నిర్వహించడానికి అనుమతి ఉంది. అందువల్ల కంపెనీ ఇజిఎం అనునుది వీడియో కాన్ఫరెన్సింగ్ మోడ్ ద్వారా నిర్వహించబడుతోంది.
2) సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా వీసి/ఓఏవిఎం ద్వారా ఇజిఎంకు హాజరు కావడానికి వాటాదారులకు సౌకర్యం కల్పించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్స్ ఉపయోగించి వాటాదారులు/సభ్యుల లాగిన్ కింద https://www.evotingindia.comలో వాటాదారులు దీనిని యాక్సెస్ చేయవచ్చు. వీసి/ఓఏవిఎం కోసం లింక్ వాటాదారుల సభ్యుల లాగిన్‌లో అందుబాటులో ఉంటుంది, అక్కడ కంపెనీ ఈవిఎస్ఎన్ ప్రదర్శించబడుతుంది.
3) సర్క్యులర్లకు అనుగుణంగా, ఇజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇ-మెయిల్ ఐడిలు నమోదు చేసుకున్న అన్ని వాటాదారులకు పంపారు. ఈ పత్రాలు కంపెనీ వెబ్‌సైట్: www.uniproltd.com లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ నోటీసును స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నుండి కూడా యాక్సెస్ చేయవచ్చు. ఈమెయిల్‌ల ద్వారా ఇజిఎం నోటీసు పంపడం 05 డిసెంబర్, 2025న పూర్తయింది.
4) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 లోని రూల్ 20 ప్రకారం, ఎప్పటికప్పుడు సవరించబడిన విధంగా, వాటాదారులకు ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ సేవలను కంపెనీ ఉపయోగించుకుంది. కటాఫ్ తేదీ అనగా 22 డిసెంబర్, 2025 నాటికి భౌతికంగా లేదా డీమెటీరియలైజ్ చేయబడిన వాటాలను కలిగిఉన్న సభ్యులు సిడిఎస్ఎల్ (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్స్ ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఇజిఎం నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపారంపై ఎలక్ట్రానిక్‌గా తమ ఓట్లను వేయవచ్చు. సభ్యులకు ఇందుమూలంగా తెలియజే యబడుతున్నది:
 1. ఇజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపారాన్ని ఇజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా నిర్వహించవచ్చు.
 2. ఇజిఎం నోటీసు యొక్క డిస్పాచ్‌ను శుక్రవారం, 5 డిసెంబర్, 2025న కంపెనీ పూర్తిచేసింది.
 3. రిమోట్ ఇ-ఓటింగ్ శుక్రవారం, 26 డిసెంబర్, 2025(ఉ.9.00 ఐఎస్టీ)న ప్రారంభమై ఆదివారం, 28 డిసెంబర్, 2025 (సా.5.00గం.లఐఎస్టీ) న ముగుస్తుంది. తీర్మానంపై ఓట్లువేసిన తర్వాత, సభ్యులు దానిని తరువాత మార్చడానికి అనుమతించబడరని సభ్యులు గమనించవచ్చు.
 4. ఇజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఓటుకు అర్హతను నిర్ధారించుటకు కటాఫ్ తేదీ: సోమవారం, 22 డిసెంబర్, 2025
 5. రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యూల్ ఆదివారం, 28 డిసెంబర్, 2025 (సా.5.00గం.లు ఐఎస్టీ) తరువాత డిసబుల్ చేయబును.
 6. ఇజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటువేసిన సభ్యులు కూడా వీసి/ఓఏవిఎం సౌకర్యం ద్వారా ఇజిఎంకి హాజరు కావచ్చు/ పాల్గొనవచ్చు, కానీ మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడరు.
 7. నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీనాటికి వాటాలను కలిగిఉన్న తర్వాత కంపెనీవాటాలను కొనుగోలు చేసి కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయిన info@uniproltd.com వద్ద కంపెనీకి అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. అయితే, అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఇప్పటికే సిడిఎస్ఎల్‌లో నమోదు చేసుకున్నట్లయితే, అతను/ఆమె ఓటు వేయడానికి తన ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
 8. ఇజిఎం సమయంలో కూడా ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంచబడుతుంది మరియు వీసి సౌకర్యం ద్వారా ఇజిఎంలో హాజరైన సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానంపై ఓటు వేయనివారు మరియు లేదా అలా చేయడానికి నిషేధించబడని వారు ఇజిఎం వద్ద ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు. ఇజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా ఇజిఎంకి హాజరు కావచ్చు కానీ మళ్ళీ ఓటు వేయడానికి అర్హులు కారు:
 9. డీమెటీరియలైజ్డ్ మోడ్, ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగిఉన్న సభ్యులకు మరియు వారి ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని సభ్యులకు రిమోట్‌గా ఓటు వేసే విధానాన్ని ఇజిఎం నోటీసులో అందించబడింది.
 10. డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్‌అడ్రస్‌లను నమోదుచేసుకోని సభ్యులు మరియు భౌతిక రూపంలో షేర్లను కలిగిఉన్న సభ్యులు తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, మెసర్స్ వెంచర్ క్యాపిటల్& కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో info@vccilindia.com వద్ద అప్‌డేట్ చేసి, ఇజిఎం నోటీసు కాపీలను పొందవచ్చు మరియు వీసి ద్వారా ఇజిఎంలోపాల్గొనడానికి సూచనల కాపీలను పొందాలని అభ్యర్థించారు.
 11. స్క్రూటినైజర్ వివరాలు మరియు స్పీకర్ రిజిస్ట్రేషన్ విధానం ఇజిఎం నోటీసులో అందించబడ్డాయి.
 12. మీకు ఇ-ఓటింగ్ గురించి ఏవైనా ప్రశ్నలు లేదా సమస్యలు ఉన్నచో మీరు www.evotingindia.comలో హెల్ప్ సెక్షన్ కింద అందు బాటులోఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQS") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ రాయవచ్చు లేదా 1800225533 లేదా రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్,మెసర్స్ వెంచర్ క్యాపిటల్&కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, 040 - 23818475/476, 040 -23868024, email: info@vccilindia.com వారిని సంప్రదించండి.

యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ కోసం
సం/-
డి.వి.రమణారెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 02957936
తేది: 11-12-2025
ప్రదేశం: హైదరాబాద్

K&R RAIL ENGINEERING LIMITED
Registered Office: 3rd floor, Sai Krishna, Plot No. 797 A, Road No. 36, Jubilee Hills, Hyderabad 500033 Email: krrailengineering@gmail.com
Phone: +91 4027017617, +91 40 27000499 Fax: +91 40 270001295

42వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు కె&ఆర్ రైల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ యొక్క సభ్యుల 42వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) వీడియోకాన్ఫరెన్సింగ్ (వీసి) మరియు ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా సోమవారం,29 డిసెంబర్, 2025న మ.02.00గం.లకు (ఐఎస్టీకి) నిర్వహించబడును. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంసిఏ) ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.లు 09/2023 తేది.25 సెప్టెంబర్, 2023 మరియు సెబీ (ఇకమీదట ఉమ్మడిగా "సర్క్యులర్లు"గా పేర్కొనబడును) ద్వారా జారీచేసిన సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఒడి-2/పి/సిఐఆర్/2023/167 తేది.7 అక్టోబర్, 2023ను అనుసరించి కంపెనీలు సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఏజిఎం నిర్వహించడానికి అనుమతి ఉంది. అందువల్ల కంపెనీ ఇజిఎం అనునుది వీడియో కాన్ఫరెన్సింగ్ మోడ్ ద్వారా నిర్వహించబడుతోంది.
2) సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు కావడానికి వాటాదారులకు సౌకర్యం కల్పించబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్స్ ఉపయోగించి వాటాదారులు/సభ్యుల లాగిన్ కింద https://www.evotingindia.comలో వాటాదారులు దీనిని యాక్సెస్ చేయవచ్చు. వీసి/ఓఏవిఎం కోసం లింక్ వాటాదారుల సభ్యుల లాగిన్‌లో అందుబాటులో ఉంటుంది, అక్కడ కంపెనీ ఈవిఎస్ఎన్ ప్రదర్శించబడుతుంది.
3) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 లోని రూల్ 10తో చదవగల కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 91 ప్రకారం,ఎప్పటికప్పుడు సవరించబడిన విధంగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42ను అనుసరించి సభ్యుల రిజిస్టర్‌మరియు వాటా బదిలీ పుస్తకాలు ఏజిఎం నిమిత్తం 23.12.2025 నుండి 29.12.2025 వరకు (రెండు రోజులతోకలిపి) మూసివేయబడుతాయి.
4) సర్క్యులర్లకు అనుగుణంగా, ఏజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇ-మెయిల్ ఐడిలు నమోదుచేసుకున్న అందరూ వాటాదారులకు పంపారు. ఈ పత్రాలు కంపెనీ వెబ్‌సైట్: www.krrailengg.com లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ నోటీసును స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నుండి కూడా యాక్సెస్ చేయవచ్చు. ఈమెయిల్‌ల ద్వారా ఏజిఎం నోటీసు పంపడం 6 డిసెంబర్, 2025న పూర్తయింది.
5) కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 12తో చదవగల కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 108 ప్రకారం, వాటాదారులకు ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ సేవలను కంపెనీ ఉపయోగించుకుంది. కటాఫ్ తేదీ అనగా 22 డిసెంబర్, 2025 నాటికి భౌతికంగా లేదా డీమెటీరియలైజ్ చేయబడిన వాటాలను కలిగిఉన్న సభ్యులు సిడిఎస్ఎల్ (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్స్ ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపారంపై ఎలక్ట్రానిక్‌గా తమ ఓట్లను వేయవచ్చు. సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయబడుతున్నది:
 1. ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపారాన్ని ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా నిర్వహించవచ్చు.
 2. వార్షిక రిపోర్టు 2024-25తో పాటుగా 42వ ఏజిఎం నోటీసు డిస్పాచ్‌ను శనివారం, 6 డిసెంబర్, 2025న కంపెనీ పూర్తిచేసింది.
 3. రిమోట్ ఇ-ఓటింగ్ శుక్రవారం, 26 డిసెంబర్, 2025 (ఉ.9.00 ఐఎస్టీ)న ప్రారంభమై ఆదివారం, 28 డిసెంబర్, 2025 (సా.5.00గం.ల ఐఎస్టీ) న ముగుస్తుంది. తీర్మానంపై ఓట్లువేసిన తర్వాత, సభ్యులు దానిని తరువాత మార్చడానికి అనుమతించబడరని సభ్యులు గమనించవచ్చు.
 4. ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఓటుకు అర్హతను నిర్ధారించుటకు కటాఫ్ తేదీ: సోమవారం, 22 డిసెంబర్, 2025
 5. రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యూల్ ఆదివారం, 28 డిసెంబర్, 2025 (సా.5.00గం.లు ఐఎస్టీ) తరువాత డిసబుల్ చేయబును.
 6. ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటువేసిన సభ్యులు కూడా వీసి/ఓఏవిఎం సౌకర్యం ద్వారా ఏజిఎంకి హాజరు కావచ్చు/ పాల్గొనవచ్చు, కానీ మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడరు.
 7. నోటీసు పంపిన తర్వాత మరియు కటాఫ్ తేదీనాటికి వాటాలను కలిగిఉన్న తర్వాత కంపెనీ వాటాలను కొనుగోలు చేసి కంపెనీలో సభ్యుడైన ఏ వ్యక్తి అయిన krrail1994@gmail.com వద్ద కంపెనీకి అభ్యర్థన పంపడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు. అయితే, అతను/ఆమె రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఇప్పటికే సిడిఎస్ఎల్‌లో నమోదు చేసుకున్నట్లయితే, అతను/ఆమె ఓటు వేయడానికి తన ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
 8. ఏజిఎం సమయంలో కూడా ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంచబడుతుంది మరియు వీసి సౌకర్యం ద్వారా ఏజిఎంలో హాజరైన సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానంపై ఓటు వేయనివారు మరియు లేదా అలా చేయడానికి నిషేధించబడని వారు ఏజిఎం వద్ద ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఓటు వేయడానికి అర్హులు. ఏజిఎంకి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా ఏజిఎంకి హాజరు కావచ్చు కానీ మళ్ళీ ఓటు వేయడానికి అర్హులు కారు:
 9. డీమెటీరియలైజ్డ్ మోడ్, ఫిజికల్ మోడ్‌లో షేర్లను కలిగిఉన్న సభ్యులకు మరియు వారి ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని సభ్యులకు రిమోట్‌గా ఓటు వేసే విధానాన్ని ఏజిఎం నోటీసులో అందించబడింది.
 10. డిపాజిటరీ పార్టిసిపెంట్లతో తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకోని సభ్యులు మరియు భౌతిక రూపంలో షేర్లను కలిగిఉన్న సభ్యులు తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో info@aarthiconsultants.com వద్ద అప్‌డేట్ చేసి, ఏజిఎం నోటీసు, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం 42వ ఏజిఎం నోటీసుతోపాటుగా 2024-25 వార్షిక రిపోర్టు కాపీలను పొందవచ్చు మరియు వీసి ద్వారా ఇజిఎంలో పాల్గొనడానికి సూచనల కాపీలను పొందాలని అభ్యర్థించారు.
 11. స్క్రూటినైజర్ వివరాలు మరియు స్పీకర్ రిజిస్ట్రేషన్ విధానం ఏజిఎం నోటీసులో అందించబడ్డాయి.
 12. మీకు ఇ-ఓటింగ్ గురించి ఏవైనా ప్రశ్నలు లేదా సమస్యలు ఉన్నచో మీరు www.evotingindia.comలో హెల్ప్ సెక్షన్ కింద అందు బాటులోఉన్న తరచుగాఅడిగే ప్రశ్నలు ("FAQS") మరియు ఇ-ఓటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ రాయవచ్చు లేదా 1800225533 లేదా రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెసర్స్ ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్: 040-27638111 / 27634445, ఇమెయిల్: info@aarthiconsultants.com వారిని సంప్రదించండి.

కె&ఆర్ రైల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కోసం
సం/-
అమిత్ బన్సాల్
పూర్తికాలపు డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-12-2025

నేడే రెండో విడత పోరు

- పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసిన ఇసి
- 3,911 గ్రామాలు, 29,917 వార్డుల్లో ఎన్నికలు
- 3,769 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్.. రూరల్ ఏరియాల్లో వీడియోగ్రఫీ
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు
- రూ.8,59,39,828 నగదు సీజ్, 33.262 మంది బైండోవర్
- తెలంగాణ ఎన్నికల సంఘం వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 193 మండలాల్లోని 3,911 పంచాయతీల్లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్టు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, ఆ తర్వాత మధ్యాహ్నం 2గంటల నుంచి కౌంటింగ్ ఉంటుందన్నారు. ఆదివారం సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తామనీ, వీలు కాకుంటే సోమవారం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్ల నియామకం జరిగిందని తెలిపారు. 99 శాతం ఓటర్ స్లిప్‌లు పంపిణీ, సిబ్బందికి శిక్షణ పూర్తి అయిందని పేర్కొంది. 31 జిల్లాల్లో 38,337 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 57,22,665 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 27,96,006 మంది పురుష ఓటర్లు, 29,26,306 మంది మహిళా ఓటర్లు, 153 మంది ఇతరులు ఉన్నారని వివరించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు 4,593 మంది రిటర్నింగ్ అధికారులను, 30,661 మంది ఇతర సిబ్బందిని నియమించినట్టు వివరించారు. మూడు విడతలకు కలిపి మొత్తం 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. ఓటు వేసే వారు తమ ఎలక్షన్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర 18 రకాల ఐడీ కార్డులను అనుమతించినట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 3,769 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. దీన్ని సెంట్రలైజ్ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలకు లాగిన్ పాస్‌వర్డ్ ఇచ్చింది. ఏయే పోలింగ్ స్టేషన్లో ఏం జరుగుతుందో వీరు తమ లాగిన్ ద్వారా ఎప్పటి కప్పుడు సమీక్షించే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా పోలింగ్, ఇబ్బందులు, ఇతర శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకుంటారు. నెట్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లో లోకల్ వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేశారు. అలాగే ఫిర్యాదుల కోసం 92400212456 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఓటర్లందరూ పోలింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది.

8.59 కోట్ల నగదు స్వాధీనం

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలైనప్పటినుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.8,59,39,858 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. రూ.2.28,27,539 విలువైన మత్తు పదార్థాలు, రూ.3,46,95,639 విలువైన మద్యం సీజ్ చేశామని పేర్కొంది. 12,15,500 విలువచేసే బంగారు ఆభరణాలు, రూ.69,16,560 విలువ చేసే ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఇప్పటి వరకు 3,675 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామనీ, 33,265 మందిని బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు.. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఎన్నికల సంఘం వివరించింది.

రెండో విడత పోలింగ్ వివరాలు

జిల్లాలు : 31
మండలాలు : 193
పంచాయతీలు : 3,911
పోటీలో ఉన్న అభ్యర్థులు: 12,782
వార్డులు : 29,917
పోటీలో ఉన్న అభ్యర్థులు: 71,071
ఓటర్లు : 57,22,665
మహిళలు : 29,26,306
పురుషులు: 27,96,006
ఇతరులు : 153
పోలింగ్ స్టేషన్లు : 38,337

జెసిబి అతిపెద్ద ఎక్స్కవేటర్ ఆవిష్కరణ

హైదరాబాద్ : దక్షిణాసియాలో అతిపెద్ద నిర్మాణ పరికరాల ఎగ్జిబిషన్‌గా గుర్తింపు పొందిన ఎక్స్‌కాన్ 2025లో అత్యాధునిక యంత్రాలు, డిజిటల్ సొల్యూషన్లను ఆవిష్కరించినట్లు జెసిబి ఇండియా తెలిపింది. వీటిలో ప్రధానంగా 52 టన్నుల అతిపెద్ద ఎక్స్కవేటర్ ఒక్కటని జెసిబి ఇండియా సిఇఒ, ఎండి దీపక్ శెట్టి పేర్కొన్నారు. భారత్ నుంచి జెసిబి 135 దేశాలకు ఎగుమతులు చేస్తోందన్నారు. 2-5 టన్నుల ఎక్సకవేటర్ శ్రేణిలోనూ బ్యాక్‌హో లోడర్లను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. తక్కువ నిర్వహణ ఖర్చు, అధిక ఇంధన సామర్థ్యం కలిగి ఉన్నాయన్నారు.

మహారాజ శ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 85/2020
పఠాన్ కలీమ ఖానం ...వాది
వర్సస్
పఠాన్ ఖాదర్ వలి ఖాన్ మరియు నలుగురు ...ప్రతివాదులు
టు,
5వ ప్రతివాది చిరునామా
మొహమ్మద్ మసూద్ అహమ్మద్ ఖాన్ తండ్రి లేట్ పి.మొహమ్మద్ ఖాన్,
వయసు సుమారు 49 సంవత్సరాలు,
ముస్లిం, ప్రైవేటు ఉద్యోగం,
LIG-624, BHEL, ఆర్.సి.పురం,
హైదరాబాద్ -502032,
తెలంగాణా రాష్ట్రం.
పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 9వ తేదీ జనవరి నెల 2026: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 11-12-2025
ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

సాఫ్ట్‌వేర్ టు సర్పంచ్

- గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు పుట్టిన ఊరికి ఎంతో కొంత సేవ చేయాలన్న తపనతో తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకునికి.. ఆ గ్రామస్తులు పట్టం కట్టారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పలుగు తండా గ్రామపంచాయతీలో యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నేనావత్ కిషన్ నాయక్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింపుల్ సిటీగా ఉండే నేనావత్ కిషన్ నాయక్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తూనే గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నాడు. ఐదు సంవత్సరాల నుంచి నిత్యం ఏదో ఒక ప్రజా సమస్యపై అధికారులు, ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేసేవాడు. ముఖ్యంగా తండాలో కనీసం మురుగు కాలువ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాన్ని కిషన్ నాయక్ పరిష్కరించాడు. ఏడేళ్ల నుంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసినా కలగని సంతృప్తి.. గ్రామం కోసం పని చేస్తుంటే కలుగుతోందని కిషన్ చెప్పారు. పలుకు తండా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజలు ఆ నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఏకగ్రీవం అనేది ప్రజలు ఇచ్చిన బహుమతి అని, దీన్ని సద్వినియోగం చేసుకుంటూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సొంత డబ్బులతో బోర్ రిపేరింగ్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నోట్స్ బుక్కులు, పెన్నులు, పుస్తకాలు, వాటర్ బాటిల్స్, విద్యార్థులకు ప్రతి సంవత్సరం అందించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో తండావాసులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని కిషన్ తెలిపారు.

హెచ్‌పిఎల్ ఛాంపియన్‌గా క్రెడికాన్ మావెరిక్స్

హైదరాబాద్ : హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్ (హెచ్‌పిఎల్) తొలి సీజన్ అత్యంత ఉత్సాహంగా ముగిసింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని 'ది లీగ్' వేదికగా జరిగిన తుది పోరులో క్రెడికాన్ మావెరిక్స్ జట్టు విజయం సాధించి, తొలి సీజన్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆల్ స్టార్స్ జట్టుతో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేసింది. పోరు హోరాహోరీగా సాగి, ఏడో సెట్ అయిన నిర్ణయాత్మక టై-బ్రేకర్ వరకు వెళ్ళింది. అక్కడ మావెరిక్స్ జట్టు 4-3 తేడాతో విజయాన్ని ఖరారు చేసుకుంది. ఈ విజయంతో హెచ్‌పిఎల్ చరిత్రలో తొలి టైటిల్ విజేతలుగా క్రెడికాన్ మావెరిక్స్ జట్టు తమ పేరును నమోదు చేసుకుంది. విజేతగా నిలిచిన క్రెడికాన్ మావెరిక్స్ జట్టు ట్రోఫీతో పాటు రూ.6 లక్షల నగదు బహుమతిని గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన ఆల్ స్టార్స్ జట్టు తమ అద్భుత ప్రదర్శనతో రూ.3 లక్షల నగదు బహుమతిని అందుకుంది.

తెలంగాణలో 37 స్టోర్లకు విస్తరించిన క్రోమా

- నిజామాబాద్‌లో కొత్త స్టోర్ ఏర్పాటు

నిజామాబాద్ : టాటా గ్రూపునకు చెందిన రిటైల్ చెయిన్ క్రోమా తెలంగాణలో 37 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. నిజామాబాద్‌లో తమ మొట్టమొదటి స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా రాష్ట్రంతో తమ ఉనికిని మరింత పెంచుకున్నట్లయ్యిందని పేర్కొంది. ఈ కొత్త స్టోర్‌లో ఉత్పత్తులపై డిసెంబర్ 26 వరకు 5 శాతం తగ్గింపు, ఆ తర్వాత జనవరి 14 వరకు 4 శాతం తగ్గింపును పొందొచ్చని పేర్కొంది. ఎంపిక చేసిన స్మార్ట్‌ఫోన్‌లు, టివి, ల్యాప్‌టాప్‌లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లపై అద్భుతమైన ఆఫర్లను పొందొచ్చని తెలిపింది.

కామ్రేడ్లను కలుపుకుపోవడం మా బాధ్యత

- నాటి, నేటి రాజకీయాలకు అర్థాలు మారాయి
- విలువలతో కూడిన రాజకీయమే సమాజానికి మేలు
- సిపిఎం సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రచార ర్యాలీలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కామ్రేడ్‌లను కలుపుకోవడం మా బాధ్యత అని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా పానగల్ మండలం రేమొద్దుల గ్రామంలో కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి రేగిచెట్టు నిరంజన్ ఎన్నికల ప్రచార ర్యాలీలో శనివారం మంత్రి జూపల్లి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల కోసం పనిచేసే కామ్రేడ్‌లను ఎన్నికల సందర్భంగా కలుపుకుపోవడం తమ బాధ్యతని వ్యాఖ్యానించారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రాజకీయంగా ఎదిగానని తెలిపారు. పలు సందర్భాల్లో సిపిఎం జిల్లా నాయకత్వం తనకు మద్దతు ప్రకటించి అండగా నిలిచిందని గుర్తుచేశారు. అలాంటిది ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో రేమొద్దుల గ్రామపంచాయతీకి ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థిగా రేగిచెట్టు నిరంజన్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఈ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత తాను తీసుకుంటున్నానని తెలిపారు. నాటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు అర్థాలు మారాయని, అప్పట్లో వ్యక్తులు సామాజిక అంశాల కోణంలో ఎంతో ప్రాధాన్యం ఉంటే.. నేడు రాజకీయ అంశాలు డబ్బు, వ్యక్తుల పరంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలు సమాజానికి మేలు చేస్తాయని, రాజకీయాలకు అతీతంగా సిపిఎం అభ్యర్థికి భారీ మెజార్టీతో ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

గత విజయాల కన్నా నేడు సమస్యల పరిష్కారం ముఖ్యం...

గతంలో సాధించిన విజయాల కన్నా నేడు గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం ముఖ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జబ్బార్, రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సర్పంచ్ అభ్యర్థి రేగిచెట్టు నిరంజన్ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం మంత్రి సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి సరఫరాదారుల అరెస్ట్

- రూ.70 లక్షల హ్యాష్ ఆయిల్, గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరంలో గుట్టుచప్పుడు కాకుండా హ్యాష్ ఆయిల్, గంజాయిని సరఫరా చేస్తున్న ముఠాలోని ఐదుగురిని (హెచ్‌న్యూ) హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ టీమ్ అదుపులోకి తీసుకుంది. లంగర్‌హౌజ్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి నిందితుల నుంచి రూ.70లక్షల హ్యాష్ ఆయిల్, ఐదు కిలోల గంజాయి, వాహనంతోపాటు ఐదు సెల్‌ఫోన్లు తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సిసిఎస్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి జివి.రఘునాథ్ వివరాలు వెల్లడించారు. ఒడిషాకు చెందిన పౌల్ ఖాలీ, ఎపి శ్రీకాకుళానికి చెందిన క్రుషాన్ జెల్లా, చైతన్య, హైదరాబాద్ మాదాపూర్‌లో నివాసముంటున్న వైకుంఠరావు, రంగారెడ్డి జిల్లాకు చెందిన బాలాజీని అరెస్టు చేశారు. శ్రీకాకుళానికి చెందిన వైకుంఠరావు 2008 ఆర్మీలో చేరాడు. కార్మికునిగా, డ్రైవర్‌గా చెన్నయ్‌తోపాటు పలు ప్రాంతాల్లో పనిచేశాడు. 2015లో హైదరాబాద్ యూనిట్‌లో పనిచేశాడు. రిటైర్డ్ అయిన తర్వాత 2019లో శ్రీకాకుళంలో వ్యవసాయం చేశాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చి కారు డ్రైవర్‌గా చేశాడు. అయితే కోవిడ్‌లో అతని ఉద్యోగం పోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సులువుగా డబ్బులు సంపాదించాలని నగరంలో ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. గుట్టుచప్పుడు కాకుండా ఒడిషా నుంచి గంజాయిని తీసుకొచ్చి నగరంలో సరఫరా చేస్తున్నాడు. గంజాయిపై పోలీసుల నిఘా అధికం కావడంతో హాష్ ఆయిల్‌ను సరఫరా చేయడం ప్రారంభించాడు. 2020లో పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లొచ్చాడు. జైలు నుంచి బయటకు వచ్చిన నిందితుడు బాలాజీ, చైతన్యతో కలిసి గంజాయి, హాష్ ఆయిల్‌ను చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి సరఫరా చేయడం మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న నార్కొటెక్ బృందాలు ఈ ముఠాగుట్టును రట్టుచేశాయి. ఐదుగురిని అరెస్టు చేశాయి. ఈ సమావేశంలో సిఐ డ్యానియేల్, ఎస్ఐ వెంకటరాములు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT PALAKOL
I.A.No.486/2025 in O.S.No.4/2025
Between:
1.బంగారు విజయ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుప్తా
2.బంగారు ఉదయ భాను నాగ శృతి ...Plaintiffs
1.కోరాడ కోదండ రాము
2.కోరాడ రామకృష్ణ ...Defendants
పై నెంబరు O.S.No.4/2025 గ్రంథంలో సదరు వాది, రెండొవ ప్రతివాదికు ఎన్నిసర్యాయములు సదరు కోర్టు ద్వారా సమన్లు పంపియున్నను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు రెండొవ ప్రతివాది అయిన కొరడా రామకృష్ణ S/o.(లేట్) సూర్యనారాయణ, రెసిడెంట్ డోర్‌నెంబర్.11-4, ప్లాట్ నెంబర్.321, శ్రీ రామకృష్ణాపురం, సరూర్నగర్, గ్రేటర్ హైదరాబాద్, కే.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రము అను Substitute Service పేపరు పబ్లికేషన్ ద్వారా సమన్లు అమలు జరుపుటకు సదరు కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. సదరు O.S.No.4/2025 గ్రంథములో మీ కేమైనా ఆక్షేపణలున్న యెడల ది.26-12-2025వ తేదీన ఉ.10.30 నిIIలకు పైకోర్టులో హాజరయి ఆక్షేపణలు తెలుపవలెను.
దిరిశాల నాగ వెంకట హరగోపాల్
న్యాయవాది, పాలకొల్లు.
సెల్: 9989006916

IN THE COURT OF HON`BLE VII ADDL.M.M.-CUM-ADDL. JR. CIVIL JUDGE, R.R.DISTRICT AT :: HAYATHNAGAR
O.S.No. 228 OF 2023
Between:-
Konduru Ramachandra Rao, ...Plaintiff
A N D
Akula Srinivas @ Narasimha, ...Defendant
COURT SUMMONS
To,
Akula Srinivas @ Narasimha, S/o A. Narsaiah, Aged about 60-Years, Occ: Business, Proprietor of Sri Ganesh Transport Trailor Service, R/o Plot No.32, H.No.5-4-528, Rajeshwari Colony, Road No.6, Near Bommalagudi, Bagh Hayathnagar, Hyathnagar, R.R. District-501 505 (T.S.). ...Defendant
WHEREAS the above Suit is filed for Declaration of Title and Consequen tial relief of Recovery of Possession and Perpetual Injunction by the Plaintiff against You in respect of the Suit Property. As You avoided to receive the Court Summons in the above Suit in-spite of sending the Summons several times, and as directed by this Hon`ble Court, this Publication is made for your appearance to answer the above Suit-Claim on 06.02.2026. Therefore, You are hereby directed to appear either in person or through your Advocate duly instructed to appear on your behalf in the above Suit on **06.02.2026** at **10.30** AM before the above Hon`ble Court, failing which the matter will be heard and decided in your absence by the Hon`ble Court by setting You Ex.Parte. Suit Schedule Property All that part and parcel of the land an extent of 16.33-Sq.Yards out of 256-Sq.Yards (49` length and 47` width) with the dimensions of 49` length and 3` width on the Southern-side of Plot No.25 in Sy.No.104, situated at Bagh Hayath nagar-Village, Hayathnagar Municiplity (Old L.B.Nagar Municipality), Ranga Reddy District and bounded by:- **North :** Part of the Plot No.25 **South :** Plot No.32 **East :** Neighbour`s land **West :** 25` Wide Road
// By Order of the Court //
Sd/- M/s Machiraju Gopala Rao,
Advocate
H.No.11-8-117(New),Plot No.9, Vikas Nagar, Saroornagar, Hyd-35.
Counsel for the Plaintiff
Cell : 9440836112

ఐద్వా జిల్లా కార్యదర్శి లంక జమున గుండెపోటుతో మృతి

- నాయకుల సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం సీనియర్ నాయకురాలు, ఐద్వా ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి లంక జమున(55) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఉదయం గుండెలో నొప్పి రావడంతో ఆమె కొడుకు కార్తీక్ వెంటనే రిమ్స్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే జమున మృతిచెందినట్టు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొళ్ల కిరణ్, ఐద్వా నాయకులు శకుంతల, మంజుల జమున ఇంటికి చేరుకున్నారు. మృతదేహంపై పార్టీ, ఐద్వా జెండాలు ఉంచి నివాళులర్పించారు. ఆమెను కొడుకును ఓదార్చారు. జమున అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10గంటలకు రణదివేనగర్‌లో నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. లంక జమున 25 సంవత్సరాలు సిపిఎం, ప్రజా సంఘాల్లో పని చేశారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. ప్రజా సమస్యలపై పార్టీ, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాల్లో ప్రజలను సమీకరించడంలో చురుకైన పాత్ర పోషించేవారు. 2000లో సిపిఎం రణదీవెనగర్ కాలనీ శాఖ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అప్పట్నుండి నేటి వరకు శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 నుంచి 2018 వరకు ఆదిలాబాద్ పార్టీ పట్టణ కార్యదర్శిగా పని చేశారు. కుమురం భీం ఇళ్లస్థలాలు, భగత్‌సింగ్‌నగర్, రణదీవెనగర్ కాలనీల ఏర్పాటు పోరాటంలో సమరశీలంగా పోరాడారు. పోలీసు కేసులను సైతం ఎదుర్కొన్నారు. జమున మృతికి పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు లంక రాఘవులు, బండి దత్తాత్రి, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్ సంయుక్త ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

పార్టీ, ఐద్వా ఉద్యమానికి తీరని లోటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్

సిపిఎం ఆదిలాబాద్ సీనియర్ నాయకులు, ఐద్వా జిల్లా కార్యదర్శి లంక జమున మరణం పార్టీకి, మహిళా ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మృతికి సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లంక జమున ఆదిలాబాద్ పట్టణ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భూపోరాటాల్లో చాలా చురుకుగా పాల్గొంటూ, పేదల పక్షాన వారి సమస్యలపై పోరాడారని కొనియాడారు. ఐద్వా జిల్లా కార్యదర్శిగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలిపారు. మద్యంతో అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్న సందర్భంలో మద్య నిషేధం విధించాలని పోరాడారని, అనేక కాలనీల్లో బెల్టు షాపులు మూసివేసేలా కృషి చేశారని గుర్తు చేశారు.

మంత్రాల నెపంతో గిరిజనుడి హత్య

- కాల్చి బూడిద చేసిన వైనం..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంత్రాల నెపంతో ఓ వ్యక్తిని హత్య చేసి కాల్చి బూడిద చేశారు.. ఈ ఘటన నిర్మల్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండి గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన నాయకపు గిరిజనుడు దేశినేని భీమయ్య (55)ను అదే గ్రామానికి చెందిన మూతి నరేష్, అతని అన్న మూతి మల్లేష్ కలిసి ఈనెల 10వ తేదీ రాత్రి కట్టెతో కొట్టి హత్య చేసి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కాల్చి బూడిది చేశారు. ఎముకలు, బూడిదను చూసి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, కడెం ఎస్ఐ సాయికిరణ్ ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మంత్రాల నెపంతో భీమయ్యను హత్య చేసినట్టు విచారణలో తెలిసినట్టు సిఐ అజయ్ కుమార్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాలెట్ పత్రాలు డ్రెయినేజీలో ప్రత్యక్షం

- ఘటనపై విచారణకు ఇసి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ పంచాయతీకి సంబంధించిన బ్యాలెట్ పత్రాలు డ్రెయినేజీలో కనిపించడంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది. జరిగిన ఘటనపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆదేశించింది. కత్తెర గుర్తుకు ఓటేసి ఉన్న బ్యాలెట్ పత్రాలు మురుగు కాలువలో దర్శనమివ్వడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. దీనిపై ఎన్నికల అధికారితో పాటు బిఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి స్టేజ్ -2 ఆర్ఒపై కలెక్టర్ ఇప్పటికే సస్పెన్షన్ వేటు వేసినట్టు సమాచారం.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

- నేటి నుంచి అడ్వాన్స్ బుకింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేయనుంది. ప్రయాణికులు ముందస్తు బుకింగ్ చేసుకోవాలని సూచించింది. దాదాపు 33 రైళ్లను సంక్రాంతి సేవల్లో నడపున్నట్టు సిపిఆర్ఓ శ్రీధర్ శనివారం ఒక ప్రకటన లో తెలియజేశారు. ఆయా రైళ్లకాకినాడ, విజయవాడ, సికింద్రాబాద్, తిరుపతి, లింగంపల్లి, నర్సాపూర్ మధ్య నడుస్తాయని వివరించారు. ఒకటి నుంచి మూడు సర్వీసుల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

ఆస్పత్రిపై తప్పుడు ఆరోపణలు చేయొద్దు

- మాజీ మంత్రి హరీశ్‌రావుకు కింగ్‌కోఠి ఆస్పత్రి సూపరింటెండెంట్ విన్నపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కింగ్ కోఠి ఆస్పత్రిలో 2 అల్ట్రాసౌండ్ మిషన్లు, సిటీ స్కాన్ పనిచేస్తున్నాయని, దయచేసి ఎవరూ తప్పుడు ప్రచారం చేయొద్దని ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబు విన్నవించారు. ఈ మేరకు శనివారం ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. కింగ్‌కోఠి ఆస్పత్రిలో అడ్మిట్ అయిన పిల్లలకు అల్ట్రాసౌండ్, సిటీస్కాన్ చేయడం లేదంటూ బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడటం సరిగాదని పేర్కొన్నారు. పిల్లలకు చేసిన స్కానింగ్ రిపోర్టులను చూపించారు. ఫుడ్ పాయిజన్‌తో అడ్మిట్ అయిన పిల్లల ఆరోగ్యం స్థిరంగా ఉందనీ, వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. లక్షల మందికి సేవలందిస్తున్న ఆస్పత్రిపై తప్పుడు ఆరోపణలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కింగ్‌కోఠి ఆస్పత్రిలో 2 అల్ట్రాసౌండ్ మిషన్లు, ఒక సిటీ స్కాన్ యంత్రం ఉందని, అన్నీ వర్కింగ్ కండిషన్‌లో ఉన్నాయని తెలిపారు. నిత్యం సుమారు వందమందికి స్కానింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

కొడంగల్‌లో బిఆర్ఎస్ ప్రభంజనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తొలిదశ పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ఎదిరించి గెలిచిన నూతన సర్పంచులను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు (కెటిఆర్) అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో తన నివాసంలో కెటిఆర్‌ను పలు జిల్లాల నుంచి వచ్చిన నూతన సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగం చేసినా ఎన్ని అక్రమాలకు పాల్పడినా ప్రజలు బిఆర్ఎస్ వెంటే నిలిచారని అన్నారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు భారీగా గెలవడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరి పోరాట పటిమను ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బిఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు పదుల సంఖ్యలో విజయం సాధించి ప్రభంజనం సృష్టించారని చెప్పారు.

అభివృద్ధి పేరుతో అసమానతలు పెంచుతున్నారు

- యూపీలో 3 కోట్ల ఓట్ల తొలగింపునకు చర్యలు
- అది ఎస్ఐఆర్ కాదు..ఎన్ఆర్‌సి
- కేంద్రంపై యుపి మాజీ సిఎం అఖిలేశ్‌యాదవ్ ఫైర్
- ఇండియా వేదికలోనే కొనసాగుతామని స్పష్టీకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దేశంలో ప్రజల మధ్య ఆర్థిక, సామాజిక అసమానతలను పెంచుతున్నదని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేశ్‌యాదవ్ విమర్శించారు. శనివారంనాడిక్కడి తాజ్ కృష్ణ హోటల్‌లో విజన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎఐ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలోనూ మాట్లాడారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు అందరికీ సమాన లబ్ధి చేకూరినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్లేషించారు. కానీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో సంపద కొందరికే పరిమితమవుతుందని, పదుల సంఖ్యలో అపర కుబేరులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు సంపదను అన్ని వర్గాలకూ సమానంగా పంచాలనీ, కేంద్రం ఆ పని చేయట్లేదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి, సమగ్ర అభివృద్ధిని సాధించి, అన్ని వర్గాల ప్రజలు ఎదిగేలా సంపదను పంపిణీ చేయడమే సమాజ్‌వాదీ పార్టీ విధాన లక్ష్యమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు, సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పనిచేస్తామన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 25 కోట్ల జనాభా ఉందని అక్కడి బిజెపి ప్రభుత్వం చెబుతుందని, ఎస్ఐఆర్ ద్వారా సుమారు 3 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలవడానికే బిజెపి ఎస్ఐఆర్ చేపడుతోందని ఆరోపించారు. ఇది ఎస్ఐఆర్ కాదని, ఇది జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ అని విమర్శించారు. ఎన్ఆర్సీని నేరుగా చేపట్టలేక ప్రభుత్వం ఎస్ఐఆర్‌ను వాడుకుంటున్నదనీ, ఎన్ఆర్సీకి ఎన్ని పత్రాలు అడుగుతారో ఎస్ఐఆర్‌కి కూడా అవే పత్రాలు అడుగుతున్నారని చెప్పారు. బూత్ స్థాయి అధికారులకు కూడా శిక్షణ ఇవ్వలేదని, దీంతో క్షేత్ర స్థాయిలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఓటుహక్కు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అనీ, ఓట్లను తొలగించడం వారిపని కాదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఇండియా వేదికలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా భవిష్యత్ ఎన్నికల్లో బీజేపీ గెలవడానికే ఎస్ఐఆర్ చేపట్టారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని బిజెపిని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కృత్రిమ మేధ గురించి మాట్లాడుతూ రైతులు, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణీకరణ, పట్టణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ఆరోగ్యం తదితర రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యూపీలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయనీ, వాటిని ఏఐ టెక్నాలజీ ద్వారా కట్టడి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్‌తో తనకు పాత స్నేహం ఉన్నదనీ, అందుకే ఆపార్టీ నేతల్ని కలిశానని చెప్పారు. బీహార్‌లో ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా జరగలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అఖిలేశ్‌తో బిసి సంఘాల భేటీ

దేశవ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బిసి సంఘాల జెఎసి చైర్మెన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ యుపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ చేసిన చట్టాన్ని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించేలా సమాజ్‌వాదీపార్టీ తరపున పోరాడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అఖిలేశ్‌యాదవ్‌ను శనివారంనాడిక్కడి తాజ్ కృష్ణ హోటల్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు.

రామేశ్వరం కేఫ్‌లో అఖిలేశ్‌యాదవ్‌తో కెటిఆర్ భోజనం

హైదరాబాద్‌లోని రామేశ్వరం కేఫ్‌లో ఎస్పి అధినేత, ఎంపి అఖిలేశ్ యాదవ్‌తో కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ భోజనం చేశారు. రామేశ్వరం కేఫ్‌లో భోజనం అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జీ తలసాని సాయి కిరణ్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎల్ఆర్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (ట్రి ఇంపాక్ట్)ను నాబార్డ్ సిజిఎం బి.ఉదయ్ భాస్కర్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి శనవారం కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టెక్ మహీంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమారి పల్లె, ఎల్‌టిఐ మైండ్ ట్రీ వైస్ ప్రెసిడెంట్ అమర్‌నాథ్ జూలూరి, ఇపిటిఆర్ఐ డైరెక్టర్ రాజేశ్వర్ జొన్నలగడ్డ, విండ్‌స్ట్రీమ్ ఎనర్జీ సిఇఒ వెంకట్ కుమార్ తంగిరాల అతిథులుగా హాజరయ్యారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

జనవరిలో నిరి9 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

హైదరాబాద్ : మూడవ 'నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2026'ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తోన్నట్లు జున్మోని దేవి ఖౌండ్ తెలిపారు. జనవరి 10, 11 తేదీలలో జరగనుందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణ సంస్కృతుల కలయికే లక్ష్యంగా ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. తెలంగాణ గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ ఉత్సవం జరుగుతుందన్నారు. ఈ ఏడాది మొత్తం 176 చిత్రాలు పోటీ పడగా, తుది రౌండ్‌కు ఎంపికైన అత్యుత్తమ 19 చిత్రాలను (కథా చిత్రాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు) ప్రదర్శించనున్నామన్నారు. ఆల్ అస్సాం సినీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, గముస అనే స్వచ్ఛంద సంస్థలు దీని నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు.

ఎన్నికల ముందు తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వండి..

- ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి వినూత్న నిరసన
- దేవుడి ఫొటో, పురుగుల మందు డబ్బా పట్టుకొని ఇంటింటికీ తిరిగిన దంపతులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల ముందు తన వద్ద డబ్బులు తీసుకుని ఓటు వేయని వారు తిరిగి ఆ డబ్బులు ఇవ్వాలని కోరుతూ ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి దేవుడి ఫొటో, పురుగుల మందు డబ్బా పట్టుకొని ఇంటింటికీ తిరిగాడు. ఈ ఘటన శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈనెల 11 జరిగిన మొదటి విడత సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో భాగంగా ఔరవాణి గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కల్లూరి బాలరాజు ప్రచారంలో భాగంగా ఇంటింటికీ రూ.2,000 పంచాడు. డబ్బులు తీసుకున్న వారితో ఓటు వేస్తామని హామీ తీసుకున్నాడు. గెలుపు ఖాయమనుకొని ధీమాగా ఉన్న కల్లూరి బాలరాజుకు గ్రామంలో మొత్తం 1490 ఓట్లు ఉండగా.. 517 ఓట్లు పడ్డాయి. తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి జక్కల పరమేశ్‌కు 973 ఓట్లు పడగా 456 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. దాంతో గ్రామస్తులు తన దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ కల్లూరి బాలరాజు తన భార్యతో కలిసి దేవుని ఫొటో, పురుగు మందు డబ్బా పట్టుకొని తాను డబ్బులు ఇచ్చిన గ్రామస్తుల వద్దకు వెళ్లారు. "మా వద్ద డబ్బులు తీసుకున్న వారు నిజంగా ఓటు వేసినా 10 నుంచి 20 ఓట్ల తేడాతో ఓడిపోతే.. అది సహజమని భావించే వాళ్లం.. కానీ డబ్బులు తీసుకొని మోసం చేశారు.. వాస్తవంగా ఓటు వేస్తే దేవుడిపై ప్రమాణం చేయాలి.. లేనిపక్షంలో మా డబ్బులు తిరిగి ఇవ్వాలి.. లేకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం' అని ఇంటింటికీ తిరిగారు. దీంతో గ్రామస్తులు అయోమయానికి గురయ్యారు. కొందరు డబ్బులు తిరిగి ఇచ్చినట్టు సమాచారం.

విత్తన ధ్రువీకరణ జరిగితేనే రైతుకు నాణ్యమైన విత్తనం

- విత్తన ధ్రువీకరణ సంస్థకు డిపార్ట్‌మెంట్‌లో హోదా కల్పించాలి
- ట్రెజరీ నుంచి వేతనాలివ్వాలి : ప్రొఫెసర్ కోదండరామ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విత్తన ధ్రువీకరణ జరిగితేనే రైతుకు నాణ్యమైన విత్తనం దక్కుతుందని ప్రొఫెసర్ కోదండరామ్ అభిప్రాయపడ్డారు. విత్తన ధ్రువీకరణ సంస్థకు డిపార్ట్‌మెంట్‌లో హోదా కల్పించాలని కోరారు. 010 ద్వారా ట్రెజరీ నుంచి వేతనాలివ్వాలని విన్నవించారు. శనివారం హైదరాబాద్‌లోని విత్తన ధ్రువీకరణ సంస్థ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విత్తన ధ్రువీకరణ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. దీనికి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, గద్వాల్ డివిజన్లకు చెందిన విత్తన ధ్రువీకరణ అధికారులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పర్మినెంట్ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ... విత్తనహబ్‌గా చెప్పుకునే తెలంగాణలో, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో విత్తన ధ్రువీకరణ సంస్థ పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. విత్తన ధ్రువీకరణ జరిగితేనే రైతుకు నాణ్యమైన విత్తనం అందుతుందని, కల్తీల విషయంలో జవాబుదారీ తనం ఉంటుందని తెలిపారు. సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్స్ అవశ్యకత చాలా ముఖ్యమైందన్నారు. డిపార్ట్‌మెంటల్ హోదా కల్పించడం వలన రాష్ట్రంలో విత్తనాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు (విత్తనోత్పత్తి, విత్తన ధ్రువీకరణ, నాణ్యత పరీక్ష, మార్కెటింగ్) ఒకే పరిపాలనలోకి వచ్చి, సమగ్ర పర్యవేక్షణతో రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన ధ్రువీకరణ విత్తనాల సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. తమిళనాడు, కేరళ, సిక్కిం, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ వంటి అనేక రాష్ట్రాలు ఇప్పటికే తమ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీలను వ్యవసాయ శాఖ ప్రత్యక్ష ఆధ్వర్యంలోకి తెచ్చాయని గుర్తుచేశారు. తమిళనాడు లాంటి రాష్ట్రంలో కేవలం సర్టిఫైడ్ వరి విత్తనాలనే రైతులకు అందించాలనీ, మహారాష్ట్రలో అన్ని పంటల నోటిఫైడ్ రకాలను తప్పనిసరిగా సర్టిఫికేషన్ చేయించుకోవాలని ఆయా ప్రభుత్వాలు నిబంధనలు తీసుకొచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ విత్తన ధ్రువీకరణ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు టి.జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి పెబ్బేటి మహేశ్, ఉపాధ్యక్షులు బి.రవి, కోశాధికారి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలివే..

ఉద్యోగుల పెన్షన్‌ను రూ.30 వేలకు పెంచాలి. విత్తన ధ్రువీకరణ సంస్థకు ఒక డిపార్ట్‌మెంటల్ స్టేటస్‌ను కల్పించి వ్యవసాయ శాఖలో ఒక ప్రత్యేక విభాగం కింద చేర్చాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణించి వారి జీతాలను పెంచాలి. కాంట్రాక్ట్ ప్రాతిపదిక ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు వ్యవసాయ విస్తరణ అధికారి బేసిక్ సాలరీకి సమానంగా, 32,000 లకు పెంచాలి. ఉద్యోగులకు కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలి.

విజన్ 2047 కాదు.. పాయిజన్ 2047..

- మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు కోట్లు ఖర్చు చేస్తున్న మేస్త్రీ
- పిల్లలకు మాత్రం తిండి పెట్టడం లేదు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



రేవంత్‌రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నారు కానీ ఇది విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైై కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తో కలిసి శనివారం ఆయన పరామర్శించారు. బాలికలకు అందుతున్న వైద్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. మొన్న శామీర్‌పేట్ బిసి గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారని చెప్పారు. నిన్న మాదాపూర్‌లో, బాగ్‌లింగంపల్లిలో కలుషిత ఆహార ఘటనలు వెలుగు చూసాయని తెలిపారు. ఆస్పత్రిలో చేరిన విద్యార్థులు భయంతో మళ్లీ హాస్టల్‌కు వెళ్లబోమని చెబుతున్నారన్నారు. కెసిఆర్ హయాంలో సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేదని, ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారని ఆరోపించారు. అన్నం ఉడకడం లేదని, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడేందుకు మేస్త్రీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అదే డబ్బుతో పిల్లలకు ఒక పూట కడుపునిండా భోజనం పెట్టొచ్చు కదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ మ్యాచ్‌లకు, ఢిల్లీ పర్యటనలకు సమయం ఉంది కానీ ఆస్పత్రుల్లో ఉన్న విద్యార్థులను పరామర్శించేందుకు మాత్రం ఆయనకు సమయం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై ఉన్న శ్రద్ధ, చనిపోతున్న రైతులు, విద్యార్థులపై లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు చనిపోతున్నా, బిసిలు పోరాటం చేస్తున్నా మొఖం చాటేసిన రాహుల్ గాంధీ.. నేడు ఫుట్‌బాల్ చూడటానికి వచ్చారని విమర్శించారు. కలుషిత ఆహారంతో బాధపడుతున్న విద్యార్థుల కన్నీళ్లు చూడాలని రాహుల్ గాంధీకి సూచించారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అని గొప్పలు చెప్పడం కాదు.. ముందు హాస్టల్ పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎన్ఐడిసి మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పర్యాటక శాఖ మాజీ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ గోషామహల్ ఇన్‌చార్జి ఆర్‌వి మహేందర్ కుమార్ తదితర నాయకులు ఉన్నారు.

తెలంగాణ క్యూఆర్ కోడ్‌తో చేనేత శాలువా

- ఆవిష్కరించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన చేనేత శాలువాను శనివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న తన నివాసంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు (కెటిఆర్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యూఆర్ కోడ్‌తో 'పోగు బంధంతో ఫోన్ బంధం'అనే శీర్షికతో ఈ శాలువాను రూపొందించారని చెప్పారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాల వివరాలు కనిపిస్తాయని వివరించారు. సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. తెలంగాణ చరిత్రను తెలిపే శాలువాను 15 రోజులపాటు కష్టపడి నేసిన సిరిసిల్లకు చెందిన నేతన్న నల్ల విజయ్‌కుమార్‌ను కేటీఆర్ అభినందించారు. రూపొందించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలు, ప్రముఖ కట్టడాలు, సంప్రదాయాలు, కెసిఆర్ చేసిన మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల గొప్పతనం తెలిసేలా శాలువాను రూపొందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నేత జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ ప్రోత్సాహంతో మరిన్ని అద్భుతాలు ఆవిష్కరిస్తాం : విజయ్‌కుమార్

క్యూఆర్ కోడ్‌తో శాలువాను తయారు చేయడం చాలా సంతోషంగా ఉందని నల్ల విజయ్‌కుమార్ అన్నారు. గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తమ నాన్న తయారు చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో తాను కూడా అనేక రంగులు మారే చీర, అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశానని అన్నారు. తనకు బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం వచ్చిందన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి, తెలంగాణ వారసత్వ సంపద, దేవాలయాలను శాలువాపై క్యూఆర్ కోడ్‌తో రూపొందించాలన్న ఆలోచన వచ్చిందని చెప్పారు. కాళేశ్వరం, యాదాద్రి దేవాలయం ఈ క్యూఆర్ కోడ్‌లో రూపొందించామని అన్నారు. ఈ శాలువాను కెసిఆర్‌కు అందజేస్తానంటూ కెటిఆర్ చెప్పారని వివరించారు. కెటిఆర్ ప్రోత్సాహంతో మరిన్ని అద్భుతాలను ఆవిష్కరిస్తామని, ఆయన ఎల్లప్పుడూ అండగా ఉన్నారని చెప్పారు.

షాహి ఎక్స్‌పోర్ట్ మహిళా కార్మికులకు కనీసం రూ.16 వేలివ్వాలి

- కనీస వేతన జీఒలను సవరించాలి
- సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

షాహి ఎక్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేసే మహిళా కార్మికులకు ప్రస్తుతం కనీసం రూ.16 వేల వేతనమైనా అందేలా చూడాలని, ఉమ్మడి రాష్ట్రంలో విడుదల చేసిన కనీస వేతనాల జిఒలను సవరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. హైదరాబాద్‌లోని నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్స్‌పోర్ట్ పరిశ్రమలో 2,000 మందికిపైగా మహిళా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా పరిశ్రమ నడుస్తున్నప్పటికీ కార్మికుల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉందని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాల్సి ఉండగా నెలకు రూ.11,230 మాత్రమే గ్రాస్ జీతం ఇస్తున్నారని ఎత్తిచూపారు. కార్మికులకు ఒక్కసారి కూడా ఇంక్రిమెంట్ వేయలేదని పేర్కొన్నారు. 15 ఏళ్ల కిందటి జిఒ ప్రకారమే తాము వేతనమిస్తున్నామని, ఇష్టంలేకపోతే పని బంద్ చేయాలని యాజమాన్యం బెదిరిస్తున్న విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. కనీసం రూ.16 వేల వేతనమైనా ఇవ్వాలని కోరుతూ కంపెనీ గేటు ముందు కార్మికులు తీవ్రచలిలో ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా యాజమాన్యం మొండి వైఖరి అవలంబించడాన్ని తప్పుబట్టారు. కార్మిక శాఖ అధికారులు కూడా ఈ విషయంలో సరిగా స్పందించకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఓవర్‌టైమ్ వేతనాలను కూడా యాజమాన్యం ఇవ్వట్లేదని, శని, సోమ వారాల్లో ఒక్కరోజు సెలవు పెట్టినా రెండురోజుల వేతనాన్ని కట్ చేస్తున్న విషయాన్ని ఎత్తిచూపారు. మూడు రోజులు సెలవు పెడితే ఉద్యోగం నుంచి తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. వర్క్ టార్గెట్ విషయంలో సూపర్‌వైజర్ల వేధింపు శృతిమించిపోతున్నాయని తెలిపారు. 250 మంది కార్మికులున్న చోట సబ్సిడీ క్యాంటీన్ ఉండాలనీ, షాహి పరిశ్రమలో 2 వేల మందికిపైగా కార్మికులున్నా క్యాంటీన్ లేకపోవడాన్ని ఎత్తిచూపారు. తక్షణమే షాహి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, యాజమాన్యంపై కార్మిక శాఖ చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

- ఆరు రోజులుగా తీవ్రమైన చలిలో సమ్మె
- చలించని యాజమాన్యం
- సిఎం రేవంత్‌రెడ్డికి సిఐటియు లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ జిల్లా నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని షాహి ఎక్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో మహిళా కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ కోరారు. శనివారం ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. ఆరు రోజులుగా రోడ్డుపై బైటాయించి రాత్రింబవళ్లు చలి, ఎండలో సమ్మె చేస్తున్నారని, తక్షణమే తమరు జోక్యం చేసుకుని వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని షాహి ఎక్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో సుమారు 1,600 మంది మహిళా కార్మికులు 17ఏండ్లుగా పని చేస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, యాజమాన్యాల వేధింపులు ఆపాలనీ, క్యాంటిన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని పరిశ్రమ ముందు బైటాయించి సమ్మె చేస్తున్నట్టు పేర్కొన్నారు. సమ్మెలో ఉన్న మహిళా కార్మికులను భయభ్రాంతులకు యాజమాన్యం గురిచేస్తున్నదని తెలిపారు. న్యాయమైన సమస్యను ప్రజాస్వామ్య యుతంగా పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఆ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికుల శ్రమను యాజమాన్యం దోచుకుంటున్నదని విమర్శించారు. పనిలో టార్గెట్టు పెడుతున్నారని, టార్గెట్టు పూర్తి చేయని కార్మికుల వేతనాల్లో కోతలు పెడుతున్నారని పేర్కొన్నారు. భోజన విరామం, విశ్రాంతి, టాయిలెట్‌కు వెళ్లే సమయాన్ని కూడా కుదిస్తూ అరాచకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిలదీసిన మహిళా కార్మికులను తొలగిస్తామంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. వీరికి నామమాత్రంగా రూ.తొమ్మిది వేల నుంచి రూ.11,200 వరకు మాత్రమే వేతనం ఇస్తున్నారని తెలిపారు. ఒక రోజు సెలవు పెడితే వేతనం నుంచి రూ.ఏడు వందల నుంచి రూ.ఎనిమిది వందల వరకు కట్ చేస్తున్నారనిపేర్కొన్నారు. శనివారం సెలవు పెడితే ఆదివారం కూడా వేతనంలో కట్ చేస్తున్నారని వారు తెలిపారు. ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురుకుల హాస్టల్ డిప్యూటీ వార్డెన్, ప్రిన్సిపల్, స్టాఫ్‌నర్స్ సస్పెన్షన్

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్
- ఫుడ్ పాయిజన్ ఘటన బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకుల స్కూల్ ఫుడ్ పాయిజన్ ఘటనలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్, స్టాఫ్ నర్స్, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసినట్టు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు. కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికలను శనివారం ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగవుతుందని, ఒకటి రెండ్రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని తెలిపారు. హాస్టల్‌కు ఫుడ్ మెటీరియల్ సప్లై చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల అస్వస్థత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించామని తెలిపారు. మంత్రి వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.సంతోష్ బాబు, వైద్యులు సాధన, చిన్నపిల్లల వైద్యులు, గ్రేడ్ టు నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ, ఎల్‌టీ నరసింహారెడ్డి, షాహిదా బేగం తదితరులు ఉన్నారు.

ఠాణా మెట్లెక్కిన 'పంచాయతీ' రగడ

- ఓట్లు వేయలేదని నాయకుల బూతు పురాణం
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గొల్లగూడెం వాసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రామపంచాయతీ ఎన్నికల సమరం ముగిసినప్పటికీ వైరం మాత్రం కొనసాగుతోంది. ఎన్నికలలో ఓ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల గెలుపు కోసం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఓటర్లు ఫలితాల్లో చుక్కలు చూపించారు. అది జీర్ణించుకోలేని నాయకులు తమకు ఓట్లు వేయలేదన్న అక్కసుతో బూతు పురాణం మొదలెట్టారు. దీంతో ఆగ్రహానికి గురైన ప్రజలు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ మద్దతుతో పోటీలో దిగిన సర్పంచ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల మధ్య పోరు కొనసాగింది. మొత్తం 10 వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థికి పోటీ జరగ్గా.. బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు 8 వార్డులతో పాటు సర్పంచ్ అభ్యర్థి గెలుపొందారు. హస్తం పార్టీ బలపరిచిన వారిలో రెండు వార్డు సభ్యులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఓటమిపాలైన అభ్యర్థికి మద్దతు తెలిపిన నాయకులు అవాకులు, చవాకులు పేలడం మొదలెట్టారు. ఓటమిని జీర్ణించుకోలేక ఓటర్లను దూషించారు. దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ మూకుమ్మడిగా శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. మళ్లీ శనివారం ఉదయాన్నే సుమారు 150 మంది పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమను తిట్టి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేసే వరకూ ఆందోళన విరమించేది లేదని పట్టుపట్టారు. ఫిర్యాదులో పేర్కొన్న వారిని అదుపులోకి తీసుకొని 13 మందిపై కేసు నమోదు చేసినట్టు సిఐ జి.అశోక్‌రెడ్డి తెలిపారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.